# భూ సమస్యల పరిష్కారానికి భూభారతి

- ప్రతి భూ కమతానికి నక్ష అందిస్తున్నాం
- పైలెట్ ప్రాజెక్టుకు సైదాపూర్ మండలంలోని ఘన పూర్
- రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**హుస్నాబాద్ మే 20 (నినాదం న్యూస్):** హుస్నాబాద్ నియోజకవర్గం సైదాపూర్ మండలం ఘనపూర్ గ్రామంలో భూ భారతి చట్టం -2025 పై అవగాహన సదస్సు ముఖ్య అతిథులుగా హాజరైన మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి భూ భారతి పైలెట్ ప్రాజెక్టు గా సైదాపూర్ మండలం ఘనపూర్ గ్రామం.. కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్ , ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ, మేడిపల్లి సత్యం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి,కరీంనగర్ సీపీ గౌస్ ఆలం, కరీంనగర్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేష్ ,హుస్నాబాద్ ,సైదాపూర్, కోహెడ మార్కెట్ కమిటీ చైర్మన్లు తిరుపతి రెడ్డి ,దొంత సుధాకర్,నిర్మలా జయరాజ్ , ఆర్డీవో, ఎమ్మార్వో ఇతర ముఖ్య నేతలు, అధికారులు మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ సైదాపూర్ మండలంలో భూపరమైన సమస్యలు భూ భారతి ద్వారా పరిష్కారం చేస్తాం భూమి అంటే ఆత్మగౌరవం ఆభూమి సమస్యల్లో ఉంటే పంచాయతీల్లో ఉంటే ఇబ్బందులు ఉంటాయి గ్రామాల్లో ప్రధాన సమస్య ధరణి లో మా పేరు తప్పుగా పడింది ఆ సమస్య పరిష్కారం చేయాలని మాకు వినతులు వస్తుండేవి రేవంత్ రెడ్డి పీసీసీ అధ్యక్షుడు గా ఉన్నప్పుడు ధరణి స్థానంలో భూ భారతి తీసుకొస్తామని హామీ ఇచ్చాం.. ఇచ్చిన మాట ప్రకారం భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి తెచ్చాం.. మనకి ఆదార్ కార్డు ఉంది ఇప్పుడు భూ యజమానికి భూధార్ కార్డు వస్తుంది భూనక్ష భూహక్కులు మీకు కల్పిస్తున్నాం భూమిపై అందరికీ అవగాహన కలగాలి. భూభారతి చట్టంపై అవగాహన కల్పిస్తున్నాం భూ భారతి ద్వారా భూ సమస్యలు పారదర్శకంగా అన్ని గ్రామాలు ,మండలాల్లో అవగాహన సదస్సులు కల్పిస్తున్నాం అన్నారు. సైదాపూర్ రెవెన్యూ పరమైన సమస్యలు పరిష్కారం చేసుకొని రాష్ట్రంలో రెవెన్యూ సమస్యలు లేని మండలంగా గుర్తింపు తెచ్చుకుందాం నిన్న నాగర్ కర్నూల్ జిల్లాలో గిరిజనుల కోసం ఇందిరా సౌర గిరి జల వికాసం పథకం ప్రారంభించుకున్నాం 200 యూనిట్ల ఉచిత విద్యుత్,సన్న బియ్యం పంపిణీ పథకం అమలు చేస్తున్నాం. నియోజకవర్గానికి ఒకే ఏడాది లో 3500 ఇందిరమ్మ ఇల్లు ఇచ్చాం.. గత 10 సంవత్సరాల్లో కేవలం 230 డబుల్ బెడ్ రూం ఇల్లు మాత్రమే ఇచ్చారు. అర్హత కలిగిన పేదల్లో పేదలకు ఇందిరమ్మ ఇల్లు ఇస్తున్నాం... ఇందిరమ్మ ఇళ్లు లేని ఊరు లేదు.ప్రతి గ్రామంలో పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నాం. మొదటిదశ లబ్ధిదారుల ఎంపిక చివరిదశకు వచ్చిందిఅన్నారు. చిగురు మామిడి మానకొండూరు కాలువ పనులు ప్రారంభం అవుతాయి నియోజకవర్గ సమస్యలు ముఖ్యమంత్రి ఎప్పటికప్పుడు పరిష్కారం చేస్తున్నారు. ఘనపూర్ గ్రామంలో రెవెన్యూ సమస్యలు లేకుండా చేస్తాం అన్నారు

# చెరువు తూములను అక్రమంగా తొలగిస్తే కఠిన చర్యలు



**చింతపల్లి,మే 20( నినాదం న్యూస్) :** చెరువు తూములను అక్రమంగా తెరచిన వారిపై కఠిన చర్యలు తప్పవని తాసిల్దార్ రమాకాంత్ శర్మ హెచ్చరించారు. మండల కేంద్రంలోని చెరువు తూములను తరచుగా కొందరు గుర్తుతెలియని వ్యక్తులు తెరచి చెరువులో ఉన్న నీటిని వదిలేయడం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కొందరు గుర్తుతెలియని వ్యక్తులు చెరువులో చేపలు పట్టుకోవడం కోసం తూములు తీసి నీటిని వదిలిన విషయాన్ని తెలుసుకున్న ఆయన చెరువును పరిశీలించారు. అంతకుముందు నీటిపారుదల శాఖ వర్క్ ఇన్స్పెక్టర్ రమేష్ తూము ప్రాంతంలో అక్రమంగా వేసిన వలలను తొలగించి తూములను మూయించారు. అనుమతి లేకుండా తూములను తొలగిస్తే చర్యలు తప్పవని తాసిల్దార్ హెచ్చరించారు. మరోసారి ఎవరైనా తూములను అక్రమంగా తెరచినట్లయితే, ఆయకట్టు రైతులు వారిని గుర్తించి వెంటనే తమకు తెలియజేయాలని సూచించారు.

# నకిలీ విత్తనాలపై నజర్

- వ్యవసాయ పోలీస్ శాఖ సంయుక్త తనిఖీలు
- నకిలీ విత్తనాలను అరికట్టేందుకు అవగాహన సదస్సులు



**కోదాడ,మే 20(నినాదం న్యూస్):** ఖరీఫ్ సీజన్ మరోపక్షం రోజుల్లో ప్రారంభం కానుంది. జూన్ మొదటి వారంలో తొలకరి పలకరించనుంది. ఈ నెలలో కురిసిన అకాల వర్షాలతో రైతులు తమ పంట చేనులను, పొలాల దుక్కులు దున్ని సిద్ధం చేస్తున్నారు. వానాకాలం పంటలు సాగు అంచనా మేరకు అవసరమైన విత్తనాలు, ఎరువులను సమకూర్చుకునేందుకు రైతులు సిద్ధం అవుతున్నారు. వ్యవసాయ శాఖ అధికారులు కూడా వానాకాలం పంటల సాగు వివరాలను సిద్ధం చేసుకున్నారు. ఎన్ని ఎకరాలలో ఏ ఏ పంటలు ఈ వానాకాలంలో సాగు చేస్తారో కార్యాచరణను రూపొందించారు. అందుకు అనుగుణంగానే విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచేందుకు చర్యలు చేపట్టారు. సీజన్ ప్రారంభమైందంటే మార్కెట్లోకి నకిలీ విత్తనాలు దర్శనమిస్తుంటాయి. ప్రతి సంవత్సరం ఈ తంతు జరుగుతూనే ఉంది. అక్కడక్కడ నకిలీ విత్తనాలు పట్టుబడటం కేసులు నమోదు చేయడం జరుగుతూ వస్తుంది. వ్యవసాయ శాఖ, పోలీస్ శాఖ అధికారులు కమిటీగా ఏర్పడి ఎరువుల దుకాణాలను తనిఖీ చేయడం సర్వసాధారణం. నకిలీ ఎరువులు విత్తనాలు విషయంలో ఆయా జిల్లాల కలెక్టర్లు పోలీస్ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. దీంతో ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా కలెక్టర్లు, వ్యవసాయ అధికారులు, పోలీస్ శాఖ అధికారులు నకిలీ విత్తనాలు ఎరువులపై నిఘా పెట్టారు.

**డీలర్లకు అవగాహన సదస్సులు...**

. ఇక రైతులతో, ఎరువుల దుకాణాల డీలర్లతో సమావేశాలు నిర్వహించి నకిలీ విత్తనాలు, ఎరువుల విషయంలో అవగాహన కల్పించనున్నారు. నకిలీ విత్తనాలు కొని మోసపోవద్దని ప్యాకెట్లు తప్ప విడి విత్తనాలు కొనవద్దని విత్తనాలను కొనుగోలు చేసుకున్నప్పుడు దుకాణదారుల నుండి రసీదులు తప్పకుండా తీసుకోవాలని పంట సమయం ముగిసేంతవరకు ప్యాకెట్లను భద్రపరుచుకోవాలని ఈ సమావేశాల్లో రైతులకు అధికారులు సూచించనున్నారు. రైతు వేదికలలో సమావేశాలు రైతులతో ఏర్పాటుచేసి వ్యవసాయ శాఖ అధికారులు నకిలీ విత్తనాల విషయంలో తగిన సూచనలు సలహాలు ఇవ్వనున్నారు. కల్తీ విత్తనాలను ఎవరు అమ్ముతున్నారు, ఎక్కడ నిల్వలు ఉన్నాయి తదితర వివరాలను అధికారులు సేకరించి సమాచారాన్ని తెలుసుకొని దాడులు జరిపి పట్టుకొని చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వము ఆదేశించడంతో అధికారులు అందుకు అనుగుణంగా చర్యలు చేపట్టారు

**నిబంధనలను అతిక్రమించి అమ్మితే కఠిన చర్యలు...**

. రైతు భరోసా పథకం అమలులో భాగంగా ఈ వానాకాలం ఎన్ని నిధులు అవసరము అధికారులు నివేదికలను తయారు చేస్తున్నారు. ఎంతమంది రైతులకు అర్హత ఉంది. ఎన్ని నిధులు కేటాయించాలి తదితర వివరాల సేకరణలో అధికారులు నిమగ్నమయ్యారు. పంటల బీమా పథకం కూడా సక్రమంగా అమలు చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నారు. నకిలీ విత్తనాలు, ఎరువుల విషయంలో ఉక్కు పాదం మోపేందుకు అధికార యంత్రాంగం సిద్ధమైంది. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఇక టాస్క్ ఫోర్స్ కమిటీలు దాడులు చేయనున్నారు. సమగ్ర సమాచారాన్ని తెలుసుకొని అందుకు అనుగుణంగా వ్యవహరించనున్నారు. సూర్యాపేట జిల్లాలో 486 గ్రామాలు, నల్లగొండ జిల్లాలో 868 గ్రామాలు, యాదాద్రి భువనగిరి జిల్లాలో 428 గ్రామాలు ఉన్నాయి. ఎరువుల, విత్తనాలు అమ్మే దుకాణాలు మండల కేంద్రాల్లో, గ్రామాల్లో కూడా ఉన్నాయి. లైసెన్సు కలిగిన దుకాణాలలో మాత్రమే వీటిని అమ్మాల్సి ఉంటుంది. వ్యవసాయ శాఖ అధికారుల అనుమతితో అమ్మాలి. నిబంధనలను అతిక్రమించి అమ్మితే చర్యలు చట్టపరంగా తీసుకునేందుకు టాస్క్ ఫోర్స్ కమిటీలు వెనకాడవు.

**యూరియా వినియోగం తగ్గించేందుకు..**

ఇది ఇలా ఉండగా వానాకాలం వ్యవసాయ పనులు ప్రారంభంలో భాగంగా పలుచోట్ల రైతులు దుక్కులు దున్నటం ప్రారంభించారు. ముందుగా జీలుగు విత్తనాలు వ్యవసాయ భూముల్లో చల్లుతారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా జీలుగు విత్తనాలనువ్యవసాయ శాఖ అధికారులు కేటాయించారు. రైతులకు పంపిణీ చేయాల్సి ఉంది. రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ ముందుగా రైతులకు పచ్చిరొట్ట విత్తనాలు అందించేందుకు చర్యలు తీసుకుంటుంది. జీలుగు విత్తనాలను ఇప్పటికే పంజాబ్, ఢిల్లీ, హర్యాన రాష్ట్రాల నుంచి దిగుమతి చేసుకున్నారు. జనుములను ఆంధ్రప్రదేశ్లోని కర్నూలు జిల్లా తో పాటు తెలంగాణలోని సిద్ధిపేట నుంచి తెప్పించారు. పెల్లి పెసరలు ఎక్కువగా సిద్దిపేట నుంచి తెప్పిస్తుంటారు. విత్తనాభివృద్ధి సంస్థ ఈ విత్తనాలను ఉమ్మడి నల్గొండ జిల్లాలోని అన్ని మండలాలకు పంపిణీ చేయనున్నారు. పచ్చి రొట్టె విత్తనాలను 50 శాతం రాయితీ పై న సరఫరా చేస్తారు. రైతులు విపరీతంగా యూరియా వాడుతుండడంతో వినియోగం తగ్గించేందుకు గాను ప్రభుత్వము రాయితీపై పచ్చి రొట్టె విత్తనాలను అందజేస్తుంది.సూర్యాపేట జిల్లాకు 1500 క్వింటాళ్లు జీలుగు విత్తనాలు కేటాయించారు. నల్లగొండ జిల్లాకు 3500 క్వింటాళ్ల జీలుగు విత్తనాలు 620 జనుము విత్తనాలను కేటాయించారు. యాదాద్రి భువనగిరి జిల్లాకు 1000 క్వింటాళ్ల జీలుగు విత్తనాలు 70 క్వింటాళ్లు జనుము విత్తనాలు కేటాయించారు. అంతేకాకుండా విత్తనాలను విక్రయించే కేంద్రాలను కూడా కేటాయించడం జరిగింది. సూర్యాపేట జిల్లాలో 31 కేంద్రాలు, నల్లగొండ జిల్లాలో 54 కేంద్రాలు, యాదాద్రి భువనగిరి జిల్లాలో 19 కేంద్రాలను కేటాయించారు.. ఇక వరి విత్తనాలను కూడా అందుబాటులో ఉంచేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ధరలను నిర్ణయించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అదునులోనే విత్తనాలను సరఫరా చేసి సకాలంలో వ్యవసాయ పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నారు.

# దివ్యాంగ పూజారిపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించండి

- సీఎం క్యాంప్ ఆఫీసులో ఫిర్యాదు చేసిన వికలాంగుల నేస్తం ప్రతినిధులు



**జవహర్ నగర్ మే 20 (నినాదం న్యూస్):** జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గత నెల 15వ తారీఖున దివ్యాంగుడైన పూజారి జితేందర్ శర్మను జవహర్ నగర్ మున్సి పల్ కార్పొరేషన్ పరిధిలోని కొందరు నాయకులు కుర్చీ నుంచి కింద పడేసి గాయపరచా రని ఈ విషయమై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని కోరుతూ దివ్యాంగులు మంగళవారం జ్యోతిరావు పూలే ప్రజాదర్బార్ కు వెళ్లి ఫిర్యాదు చేశారు. అనంతరం రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చెన్నారెడ్డి ఈ విషయాన్ని తెలుపగా క్షుణ్ణంగా పరిశీలించిన చెన్నారెడ్డి కుషాయిగూడ ఏసీపీకి ఫోన్ చేసి సమస్యను పరిష్కారం పరిష్కరించవలసిందిగా ఆదేశించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వికలాంగుల సమితి ప్రధాన కార్యదర్శి మోనార్ దుర్గాప్రసాద్, వికలాంగుల నేస్తం ప్రధాన కార్యదర్శి నరసింహ గౌడ్ ,తెలంగాణ వికలాంగుల రాష్ట్ర సమితి గౌరవ అధ్యక్షులు వంగ శ్రీనివాసరెడ్డి, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు బత్తిని బిక్షపతి, ఉపాధ్యక్షులు రమేష్, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నేడు మండలంలో ఎమ్మెల్యే బాలునాయక్ పర్యటన



**చింతపల్లి, మే 20 (నినాదం న్యూస్) :** మండలంలోని వివిధ గ్రామాల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడానికి స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ మండలంలో పర్యటించనున్నారు. మండలంలోని తీదేడు, నెల్వలపల్లి, ఉప్పరపల్లి, తిర్మలాపురం గ్రామాలలో సిసి రోడ్ల నిర్మాణం కోసం శంకుస్థాపనలు చేయడానికి ఉదయం 8:30 గంటల నుంచి మధ్యాహ్నం 12. 00 గంటల వరకు ఆయన మండలంలో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం మాట్లాడుతూ మండలంలోని పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలని కోరారు.

# దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతున్న 'మోడీ ప్రభుత్వం'

- నాలుగు లేబర్ కోడ్ ను రద్దు చేయాలి
- కార్మికులకు 26 వేల రూపాయలు ఇవ్వాలి
- ఏఐటీయూసీ రాష్ట్ర సమితి సభ్యులు జిల్లా అధ్యక్షుడు కే రామస్వామి



**చేవెళ్ల మే 20 (నినాదం న్యూస్):** దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు మోడీ ప్రభుత్వం దోచిపెడుతుందని ఏఐటియుసి రాష్ట్ర సమితి జిల్లా అధ్యక్షులు రామస్వామి మండిపడ్డారు.కేంద్రంలో మోడి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా కార్మిక రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ మంగళవారం చేవెళ్ల మున్సిపాలిటీ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ అధ్యక్షతన నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏఐటియుసి రాష్ట్ర సమితి సభ్యులు జిల్లా అధ్యక్షులు కే రామస్వామి హాజరై మాట్లాడుతూ దేశంలో మోడీ ప్రభుత్వం వచ్చిన తర్వాత దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతున్నాడని కార్మిక వర్గంపై దాడి మొదలు పెట్టాడని పోరాడి సాధించుకున్న 44 రకాల చట్టాలను కార్పొరేట్ శక్తులకు తలోగ్గి నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చాడని ఎనిమిది గంటల పని దినాలు పోయి 12 గంటల పని దినాలు అమలు కాబోతున్నాయని దీని ద్వారా కార్మికులకు తీవ్రమైన అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు ప్రతి కార్మికుడికి నెలకు 26 వేల రూపాయలు ఇవ్వాలని కనీస వేతనాల చట్టాలను అమలు చేయాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు దేశంలో నిత్యవసర వస్తువురా ధరలు రోజురోజుకూ పెరుగుతున్నాయని దానికి తగ్గట్టుగా కార్మికుల జీతభత్యాలు పెరగటం లేదని కార్మికుల శ్రమను పరిశ్రమల యాజమాన్యాలు దోచుకుంటున్నాయని కార్మికుల శ్రమకు తగ్గట్టుగా జీతాలు ఇవ్వాలని ఈ రోజు నుండి జులై 9 వ తేదీ వరకు కేంద్ర ప్రభుత్వం పై నిరసన ర్యాలీలు నిర్వహించాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ కార్యదర్శి ఏం సత్తిరెడ్డి శాబాది మండల కార్యదర్శి నక్క జంగయ్య రైతు సంఘం రాష్ట్ర నాయకుడు సుధాకర్ గౌడ్ బికే ఎంయూ జిల్లా అధ్యక్షుడు జే అంజయ్య ఏం సాబ్ జిల్లా అధ్యక్షుడు ఎండి మక్బూల్ ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు శివ ఏఐటీయూసీ జిల్లా కౌన్సిల్ సభ్యులు వడ్ల మంజుల మీనాక్షి లలిత సుగుణమ్మ రమాదేవి యాదయ్య నరసింహులు సత్తయ్య సాయిలు అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే మేఘారెడ్డి సాయం



**వనపర్తి ప్రతినిధి, మే 20 (నినాదం న్యూస్) :** గోపాల్ పేట్ మండలం పోలికే పహాడ్ గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ కేతేపల్లి కేశవులు అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ విషయాన్ని గ్రామ మాజీ సర్పంచ్, ఉమ్మడి గోపాల్ పేట మండల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మంద సత్యశీలారెడ్డి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే మానవతా దృక్పథంతో స్పందించి వారి కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సాయాన్ని సత్యశీలారెడ్డి ద్వారా అందించారు. బాధిత కుటుంబాన్ని ఆయన పరామర్శించి అన్ని విధాలుగా అండగా ఉంటామని మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వడ్డేమాన్ వెంకటస్వామి, గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కరుణాకర్, ఉపాధ్యక్షుడు సింగారపు చరణ్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

# కేంద్ర ప్రభుత్వ కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ



**కుత్బుల్లాపూర్, మే 20 (నినాదం న్యూస్) :** కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా, జులై 9 వ తారీకున జరుప తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారం డివిజన్ షాపూర్ నగర్ రైతు బజార్ నుండి ఉషోదయ టవర్స్ వరకు సిఐటియు, ఏఐటియుసి, టియుసిఐ,బిఆర్టియు ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ల ప్రయోజనం కోసం గతంలో పోరాడి సాధించుకున్న 29 చట్టాలను రద్దు చేసి వాటికి బదులుగా కార్మికులను మోసగిస్తూ 4లేబర్ కోడ్ లను తీసుకొస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కొత్త చట్టాల వలన కనీస వేతనం, సంఘం పెట్టుకునే హక్కు, సమ్మెలు చేసే హక్కులను కూడా కోల్పోతామని పేర్కొన్నారు. 8గంటల పనిని 12గంటలకు పెంచి కార్మికులను శ్రమ దోపిడీ చేస్తున్నారని, దేశ ఆర్థిక వ్యవస్థకు మూలస్తంభంగా ఉన్న ప్రభుత్వరంగ సంస్థలను విచ్ఛిన్నం చేస్తూ, కార్మిక ఐక్యత మీద దాడి చేసి కార్మికుల హక్కులను శ్రమ దోపిడిని చేపడుతారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కులం, మతం, అస్తిత్వ భావజాలంతో కార్మికొద్యమాన్ని దెబ్బ తీయడానికి, రాజకీయ ప్రయోజనాలను కాపాడుకోవడానికి ప్రయత్నిస్తుంది. కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం 11 సంవత్సరాల కాలంలో కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ పెద్దపెద్ద పెట్టుబడిదారులకు, కార్పొరేట్ యజమానులకు ఊడిగం చేస్తూ దేశ సంపదను అదానీ, అంబానీలకు కట్టబెడుతూ కార్మికులను బానిసలుగా మార్చే కేంద్ర బీజేపీ ప్రభుత్వం కుట్రలను తిప్పికొడతామని వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు ఎండి యూసుఫ్, జిల్లా అధ్యక్ష కార్య దర్శులు స్వామి, శ్రీనివాస్ సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎర్ర అశోక్, కుత్బుల్లాపూర్ మండల అధ్యక్ష కార్యదర్శులు కీలుకాని లక్ష్మణ్ , ఈ దేవదానం,టి యు సి ఐ రాష్ట్ర నాయకులు వి ప్రవీణ్ బి ఆర్ టి యు రాష్ట్ర నాయకులు రవి సింగ్, కార్మిక సంఘాల నాయకులు ఉమా మహేష్, హరినాథ్ రావు, నర్సింహారెడ్డి, కనకయ్య, కే, శీను, కరుణాకర్, భాష అశోక్ రెడ్డి, సుంకి రెడ్డి, దుర్గా నాయక్, మల్లారెడ్డి, రాములు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై అధికారులు, ప్రజాప్రతినిధులు దృష్టి పెట్టాలి

**- అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు సతీష్ యాదవ్**



**వనపర్తి ప్రతినిధి, మే 20 (నినాదం న్యూస్) :** అవినీతిని అంతం చేసి మట్టి, ఇసుక మాఫియాను నిర్మూలించాలని, అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రజా సమస్యలపైనే దృష్టి పెట్టాలని అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు సతీష్ యాదవ్ కోరారు. మంగళవారం పెద్దమందడి మండల కేంద్రంలో అఖిలపక్ష ఐక్యవేదిక మండల నూతన కమిటీని ఏర్పాటు చేశారు. అనంతరం మీడియా సమావేశం నిర్వహించారు.అనంతరం సతీష్ యాదవ్ మాట్లాడుతూ అఖిలపక్ష ఐక్యవేదిక వారోత్సవాల్లో భాగంగా మండల కమిటీలు వేయడం జరుగుతుందని చెప్పారు. పెద్దమందడి మండలంలో కృష్ణ యాదవ్ ను అధ్యక్షునిగా, ప్రధాన కార్యదర్శిగా చెన్నకేశవులను, ఉపాధ్యక్షులుగా శ్రీశైలంను నియమించామని చెప్పారు. రాబోవు రోజుల్లో పెద్దమందడి మండలంలో ప్రజల తరఫున ఈ కమిటీ పోరాడుతుందని, ప్రజా సమస్యలపై విస్తృతంగా పోరాడుతుందని, గ్రామ కమిటీలు కూడా మండల కమిటీ వేస్తుందని, అవినీతి అక్రమాలపై ప్రశ్నిస్తుందని చెప్పారు. ఈనెల 24న జరిగే మాజీ ఎమ్మెల్యే జయ రాములు వర్ధంతిని అన్ని రాజకీయ పార్టీలు, బీసీ సంఘాలు, కుల సంఘాలు విధిగా పాల్గొని ఘనంగా నివాళులు అర్పించాలని సతీష్ యాదవ్ పిలుపునిచ్చారు. ఈ వారోత్స వాల్లో భాగంగా అన్ని మండల కమిటీలు జూన్ 1 లోగా పూర్తి చేసుకుంటామని, ఆ తర్వాతనే ప్రజా సదస్సు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, గౌనికాడి యాదయ్య, పుల్లయ్య, బొడ్డుపల్లి సతీష్, సంద రామస్వామి, కురుమూర్తి, శివకుమార్, రమేష్ పాల్గొన్నారు